
## నడిగూడెం తాసిల్దార్ పోలింగ్ కేంద్రాల తనిఖీ



**కోదాడ - సెప్టెంబర్ 12 (సత్యనిష్ఠ),** కోదాడ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన నడిగూడెం లో రెండు పోలింగ్ కేంద్రాలను, బృందావనపురం గ్రామంలో మరో రెండు పోలింగ్ కేంద్రాలను శనివారం తహసిల్దార్ ఎల్. మంగ తనిఖీ చేశారు. స్థానికంగా ఉండని వారికి సర్ కార్యక్రమం లో భాగంగా నోటీసులను జారీ చేశారు. నోటీసులు తీసుకొని ఈనెల 15 లోపు స్థానికంగా ఉంటున్నట్లు ధృవీకరణ డాక్యుమెంట్ల ను అంద జేయాలని సూచించారు. లేని పక్షంలో ఓట్లు తొలగించడం జరుగు తుందన్నారు. ఈ విషయంలో స్థానికంగా ఉండని ఓటర్లు నోటీసులు తీసుకునేందుకు సహక రించాలన్నారు. గడువు ముగిసిన తర్వాత ఫలితం ఉండదన్నారు. బిఎల్ఓ లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

13 ఆదివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


# చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ

- **హలో తెలంగాణ ఉద్యమ కారుడా, చలో 27, యాదగిరిగుట్ట**
- **వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్**



**కోదాడ - సెప్టెంబర్ 12 (సత్యనిష్ఠ)** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం స్థాపించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా ఈ నెల 27న యాదగిరి గుట్ట లో నిర్వహించ నున్న ఉద్యమ కారుల సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. శనివారం కోదాడ పట్టణం లోని స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయం లో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో చలో యాదగిరిగుట్ట పోస్టర్ ను నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడు తూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు మరియు సంక్షేమం కొరకు కేకే కమిటీని నియమించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను, వారి సంక్షేమ పథకాలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమ కారులకు 20 శాతం టికెట్లు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు, జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ మాట్లాడు తూ సూర్యాపేట జిల్లా నుంచి సుమారు 1000 మందికి పైగా ఉద్యమ కారులు యాదగిరి గుట్ట సభకు తరలి వస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఉద్యమ కారుల ఫోరం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర నాయకులు భూపాల్, జగన్ యాదవ్, భాస్కర్, జోగు అంజన్న, కౌన్సిలర్, చీమ. నరేష్, తుపాకుల భాస్కర్, ఎండి. ముజ్జాహార్, కుక్కడపు బాబు, ఏనుగుల ఎల్లేశ్వరావు, కోళ్లూరి వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, బచ్చు రాజ్యం, బొమ్మ కంటి వీరబాబు, మేకపోతుల శ్రీను, బెల్లంకొండ వేలాద్రి, ముక్క రాములు, బొంత శివాజీ, ఉడుం కోటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు వై.ఆర్ పి. ఫౌండేషన్ ఆదర్శం

**చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు**



**నలగొండ-సెప్టెంబర్ 12(మనం న్యూస్):** సమాజసేవే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిషాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో పలు ప్రాంతాల్లో ఈరోజు కొన్ని వేల మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీ యమని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు అన్నారు. వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిషాల రవి ప్రసాద్ అనేక సామాజిక, ఆధ్యాత్మిక, విద్యా సేవ, క్రీడా సేవ కార్యక్రమాలు చేపడు తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నా రని గిరిబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ విద్యాదానం చేయడం, విద్యార్థులకు అండగా నిలవడం అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.

## గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఆర్ అండ్ ఆర్ వర్తింప చేయాలి



- **లేదంటే నిర్వాసితుల ఐక్యం చేసి పోరాడుతాం**
- **ఐద్వా మండల కార్యదర్శి సోడి.రమాదేవి**

**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా పోలవరం నిర్వాసితులను అన్యాయం చేయటం ఇప్పటికైనా ఆపాలని కటాఫ్ తేదీ తో సంబంధం లేకుండా గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్వాసితుడికి ఆర్ అండ్ ఆర్ వర్తింపజేసి పునరావాసం కల్పించాలని ఐద్వా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం విఆర్ పురం మండల కార్యదర్శి సోడి రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు మహిళా సంఘం అధ్యక్షురాలు కారం లక్ష్మి అధ్యక్షతన జరిగిన మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోడి రమాదేవి మాట్లాడుతూ నిర్వాసితులను పూర్తిగా అన్యాయం చేసే విధంగా ప్రభుత్వ కటాఫ్ తేదీలు ఉన్నాయని, నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించి గ్రామాలు ఎప్పటికీ ఖాళీ చేస్తారో తెలియదు కానీ,హడావిడిగా కట్ ఆఫ్ తేదీలు ప్రకటించి సర్వేలు జరిపి అక్కడక్కడ కొంతమందికి ఆర్ అండర్ ప్యాకేజీ ఇవ్వడం అనేది సరైనది కాదని అన్నారు.ఒకే మండలంలో ఒకచోట కట్ ఆఫ్ తేదీ ప్రకటించి 10 సంవత్సరాలు అవుతుందని, మరోచోట నాలుగు సంవత్సరాలు అవుతున్నదని కానీ ఇప్పటికీ ఆయా గ్రామాల్లో పూర్తిస్థాయిలో నష్టపరిహారం భూమికి భూమి ఇచ్చిన దాఖలాలు లేవని పునరావాసం కల్పించిన పరిస్థితి లేదని తెలిపారు.ఇప్పటికే ఆయా గ్రామాల్లో వివాహాలు చేసుకుని పిల్లలతో కూడిన 18 సంవత్సరాలు నిండిన కుటుంబాలు అనేకం ఉన్నాయని వారందరికీ గ్రామాలు కాలేజేసేనాటికి ఆర్ అండ్ ఆర్ వర్తింపజేసి పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేదంటే వేలాది కుటుంబాలు ఎక్కడికి వెళ్లాలో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వున్నారని రోడ్డున పడటం తప్ప ఆ కుటుంబాలకు మరో దారి లేదని ఆమె ఆవేదన చెందారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం కోసం ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు త్యాగం చేసిన త్యాగధనులను రోడ్డున పడేస్తారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలు ఖాళీ చేసేనాటికి ఒక కటాఫ్ తేదీ ప్రకటించి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరికీ ఆర్ అండ్ ఆర్ వర్తింపజేసి పునరావాసం కల్పించాలని ఆలోచన చేయకపోతే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వాసితులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు సున్నం పార్వతి పులి భద్రమ్మ చిక్కాల వీరమ్మ తోడం భూబమ్మ,మడకం దారమ్మ,రమాదేవి సున్నం భద్రమ్మ రాధ, గొర్రె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి: మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామానికి చెందిన డ్రైవర్ గుండు లింగరాజు గత కొద్దిరోజుల గుండెపోటు తో మరణించటం తోటి స్నేహితులు అందరు కలిసి లక్ష రూపాయల ఆర్థిక సాయన్ని మృతుని కుటుంబనికి అందించారు ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తోటి స్నేహితుడు హటాన్మరణం తమకు బాధ కలిగించింది అని తమకు తోచిన సాయన్ని అందించమని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు స్నేహితులు పాల్గొన్నారు

## ఆరోగ్య రక్షణే- పోషణ మాసం లక్ష్యం

**పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్**



సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి

ఆహారం విషయంలో మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా జీవిత ఆసాంతం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చునని అంగన్వాడి టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో శనివారం పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించి గర్భవతులు బాలింతలు ఆహారం తీసుకోవడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు స్థూలకాయ నివారణ, చక్కెర,నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు. అలాగే పౌష్టికాహారం పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.జంక్ ఫుడ్ ను తగ్గించడంతోపాటు, ఉప్పు నూనెల వాడకంపై పరిమితిని పాటించాలని ప్రచారం చేశారు. స్థానికంగా మనం ఇంట్లోనే స్వంతంగా చేసుకొనే వంటల వలన పౌష్టికాహారం లభిస్తుందని, అలాగే మునగాకు పకోడీ, పాలకూర పకోడీ,పల్లిపట్టి, నువ్వుల ఉండలు,తక్కువ ఖర్చుతో తయారు చేసుకొని ఎక్కువ పోషకాలను పొంది ఆరోగ్యం గా ఉండవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ అనిత, సత్యవతి, గోవిందమ్మ,ఈద మమత, రెబ్బా మల్లీశ్వరి, జానపటి కామేశ్వరి,సురభి త్రివేణి,షేకు ఇమాంబి,ఈద అక్కమ్మ, షేక్ సైదాబీ, తదితరులు పాల్గొన్నారు

# విప్లవ శిఖరం సీతారాం ఏచూరి

- **ములకలపల్లి రాములు**
- **బెల్లంకొండ సత్యనారాయణ**

కోదాడ - సెప్టెంబర్ 12 (సత్యనిష్ఠ) దేశ రాజకీయాల్లో ప్రభావిత మైన గొప్ప నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకల పల్లి రాములు అన్నాడు. శనివారం కోదాడ పట్టణం లోని సుందరయ్య భవన్ లో సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభ లో సీతారాం ఏచూరి ఫోటో కు పూలమాల వేసి రాములు మాట్లాడు తూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల కు ఆకర్షితుడై భారత రాజకీయాలలో శక్తి వంత మైన నాయకుడి గా ఎదిగారని ఆయన ఒక విప్లవ శిఖరం అని ఆయన కొని యాడారు. దేశం లో ప్రజాస్వామ్యం కోసం పౌర హక్కుల కోసం లౌకిక వాదం కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని ఆయన అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ను ఐక్యం చేసి మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడటం లో విశేష మైన కృషి చేశాడని ఆయన



అన్నారు. దేశం లో ఎన్ డి ఏ మతతత్వ రాజకీయాల కు వ్యతి రేకంగా వామపక్ష లౌకిక శక్తుల ను ఐక్యం చేయడం లోనూ దేశంలో ఇండియా కూటమి నిర్మాణం చేయడం లో ఆయన ముఖ్య మైన పాత్ర పోషించాడని అన్నారు. ఈ యొక్క వర్ధంతి సభకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుల మేదర మెట్ల వెంకటేశ్వర రావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే వెంకట నారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నరసింహారావు, సిపిఎం సీనియర్ నాయకులు జుట్టు కొండ బసవయ్య, సిపిఎం కోదాడ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయికుమార్, కోదాడ పట్టణ సిపిఎం నాయకులు గొర్రె ముచ్చు మరియన్న, నారదాసు శ్రీను, షేక్ జానీ, జంగపల్లి శ్రీను, గంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలం లో జరిగిన కార్యక్రమం లో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నాయకత్వం లో భారత దేశ రాజకీయాలలో విప్లవాత్మక మైన పాత్ర నిర్వహించిన, రాజ్యసభ సభ్యుడు మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ సీతారాం ఏచూరి 2 వ, వర్ధంతి సభను నిర్వహించారు. నడిగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ బీరవల్లి సుధాకర్ రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్కె లతీఫ్ బాబు, వేణు గోపాల పురం గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యుడు సంపతి పిచ్చయ్య, కాగిత రామచంద్ర పురం గ్రామ శాఖ కార్యదర్శి రెంటాల శ్రీనివాస్, సీనియర్ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాయకుడు కందుల సంజీవ రావు, బొడ్డు బాలకృష్ణ, మిట్ట గడపల శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులకు రక్షణ కరువు

- **ఆదివాసీ విద్యార్థినుల మానప్రాణాలంటే ప్రభుత్వ యంత్రాంగానికి లెక్కలేదు**
- **జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎన్ సి ఎస్టీ కు అధికారికంగా ఫిర్యాదు**
- **డైరీ నం: 77835/ఐఎన్ /2026)**
- **ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆగ్రహం**

**వీఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణ లోపం ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పడానికి అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మైనర్ బాలికలు గర్భం దాల్చిన దారుణ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని ఆది వాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి కుంజ శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రభుత్వ సంరక్షణలో ఉండాల్సిన ఆశ్ర మ పాఠశాలలు అధికారుల నిర్లక్ష్యం వల్ల అభాగ్య బాలికల జీవితాలను నాశనం చేసే కేంద్రాలుగా మారాయని ఆయన ధ్వజమెత్తారు.

**గత నేరాలను కప్పిపుచ్చడం వల్లే పునరావృత్తం**

గతంలోనూ ఇదే అడ్డతీగల ఆశ్రమ పాఠశాలలో ఒక మైనర్ విద్యార్థిని గర్భం దాల్చినప్పుడు, నాటి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేసు బయటకు రాకుండా కుట్ర పన్నారని శ్రీను ఆరోపించారు. పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని బాధిత కుటుంబ సభ్యులను భయభ్రాంతు లకు గురిచేసి, హెచ్ఎమ్ సొంత బలాన్ని ఉపయోగించి ఆ మైనర్ బాలికకు అక్రమం గా పెళ్లి చేసి కేసును మూసివేశారన్నారు. ఆనాడే ఆదివాసీ సంక్షేమ పరిషత్ బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని పోరాటం చేసినప్పటికీ, జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీ ఏ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించ డం వల్లే నేడు మళ్లీ ముగ్గురు మైనర్ బాలికల జీవితాలు బలికావాల్సి వచ్చిందని మండిపడ్డారు.

**అధికారులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి**

విద్యార్థినులకు మంచిచెడులు చెప్పి, అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన పాఠశాల యాజమాన్యం తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించారు. కేవలం నెలవారీ కమీషన్లు, మామూళ్లపై ఉన్న శ్రద్ధ అధికారులకు విద్యార్థినుల భద్రతపై లేకపోవడం దారుణమన్నారు. పాఠశాలలో ఈ దారుణాలు జరగడానికి డిప్యూటీ డైరెక్టర్



, అడ్డతీగల ఏటీడబ్ల్యూఓ ల పర్యవేక్షణ లోపమే కారణమని, వారి అధికార దుర్వినియోగం వల్ల జరిగిన ఈ నష్టానికి వారే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన ప్రధానోపాధ్యాయురాలు , వార్డెన్ ను తక్షణమే విధుల నుండి తొలగించడమే కాకుండా, పర్యవేక్షణలో విఫలమైన డిడి, ఏటీడబ్ల్యూఓలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సెక్షన్ 4 కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్ ఆశ్రయించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ఈ దారుణాలపై స్థానిక యంత్రాంగంపై నమ్మకం లేకపోవడ ంతో, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎన్సీఎస్టీకు అధికారికంగా ఫిర్యాదు చేశామని (డైరీ నెంబర్: 77835/ఐఎన్ /2026, నిందితులతో పాటు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధి కారులను ఆదేశించాలని కమిషన్ను కోరినట్లు కుంజ శ్రీను తెలిపారు. ఇకనైనా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆశ్రమ పాఠశాలల్లో బాలికలకు రక్షణ కల్పించక పోతే ఏజెన్సీవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మనంలో 12వ సారి అన్నదానం



నార్కట్ పల్లి,సెప్టెంబర్ 12( సత్యనిష్ఠ )
మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదల నిత్యం అన్నదానం 638 రోజున 12వ సారి ,కీ,శే,పోలగోని పెద్దులు - బుచ్చమ్మ వారి జ్ఞాపకార్థంగా - వారి కొడుకు కోడలు పోలగొని నాగరాజు నీరజ 12వ సారి 100 మందికి నిరుపే దలకు, నిస్సయులకు, బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది. నాగరాజు మాట్లాడుతూ మా అమ్మ నాన్నల మీద ప్రేమను 100మంది ఆకలి తీర్చటంలో మా అమ్మ ప్రేమ విల్లా ఆకలి లో కనిపిస్తుంది.ప్రతి నెల ఇలాగే ఆకలితో వున్న అభాగ్యులకు అండగా నిలుస్తాను అని తెలిపారు. నాలాగే మనం అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుంటున్నాను. ఇంతక మించిన పుణ్యకార్యం లేదు అని నమ్ముతున్నను తెలిపారు.సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు మాట్లాడుతూ మా సంస్థ కీ పోలగోని నాగరాజు గారు మాకు దేవుడు లాంటోడు అని, వారి సహకారాలు మరువలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరీ ఈశ్వర్ రావ్ , దైద నాగరాజు పాల్గొన్నారు.

# గత పాలకవర్గాల నిర్లక్ష్యమే నేటి పారిశుధ్య సమస్యలకు కారణం

- **జువ్విగూడెం గజీపీ కు తక్షణమే ట్రాక్టర్ ట్రాలీ మంజూరు చేయాలి**
- **సర్పంచ్ చింత అనిల్ కుమార్**



**నల్గొండ-సెప్టెంబర్ 12 (సత్య నిష్ట)**
నార్కట్‌పల్లి మండలం, జువ్విగూడెం: గ్రామ పారిశుధ్య సమస్యలు నేడు తీవ్రంగా మారడానికి గత పదేళ్లుగా పనిచేసిన పాలకవర్గాల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని జువ్విగూడెం గ్రామ సర్పంచ్ చింత అనిల్ కుమార్ విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య అవసరాలకు అత్యంత కీలకమైన ట్రాక్టర్ ట్రాలీని కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ వద్ద ట్రాక్టర్ ఉన్నప్పటికీ, ట్రాలీ లేకపోవడంతో చెత్త సేకరణ, వ్యర్థాల తరలింపు, పారిశుధ్య నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి ప్రాథమిక సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత అప్పటి పాలకవర్గాలపై ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను నిర్వర్తించకపోవడం వల్ల ప్రస్తుతం ఆ భారాన్ని గ్రామ ప్రజలు, ప్రస్తుత పాలకవర్గం భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను సర్పంచిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నానని తెలిపారు. ట్రాక్టర్ ట్రాలీ మంజూరు కోసం సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి వినతి పత్రాలు అందజేసి, సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకవర్గాల నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఆయన, గ్రామాభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే కనీస అవసరమైన ట్రాలీని అప్పుడే ఏర్పాటు చేసి ఉండేవారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జువ్విగూడెం గ్రామ పంచాయతీకి తక్షణమే ట్రాక్టర్ ట్రాలీని మంజూరు చేసి, పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను సర్పంచ్ చింత అనిల్ కుమార్ కోరారు.

# 56 శాతం బీసీలకు రాజకీయ న్యాయం ఎక్కడ?

- **రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్**

**హైదరాబాద్/సోమాజిగూడ -(సెప్టెంబర్ 12( సత్య నిష్ఠ )**
తెలంగాణలో జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం, అధికార భాగస్వామ్యం ఎందుకు దక్కడం లేదని బీసీ నాయకుడు శ్రీ వట్టే జానయ్య యాదవ్ ప్రశ్నించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ వేదికగా జరిగిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. బీసీల సభలు, సమావేశాలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సమాజాన్ని కదిలించే స్థాయిలో ఉండాలని జానయ్య యాదవ్ అన్నారు. జనాభాలో మెజారిటీగా ఉన్నప్పటికీ రాజకీయనిర్ణయాధికారంలో బీసీలకు తగిన స్థానం లేకపోవడంపై సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐక్యతతోనే రాజకీయ మార్పు సాధ్యం**
వివిధ కుల సంఘాలు, రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు తమ తమ పరిధుల్లో పనిచేస్తున్నప్పటికీ, బీసీలందరూ ఒకే వేదికపైకి వచ్చి రాజకీయ హక్కుల కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.
కులాల వారీగా చైతన్యం పెంచుకుని, ఆ తర్వాత బీసీలుగా ఐక్యమై రాజకీయ oగా బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందుబాటు లో ఉన్న ప్రస్తుత కాలంలో బీసీ రాజకీ య చైతన్యాన్ని మారుమూల ప్రాంతాల




వరకు తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు.

**జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం ఉండాలి**
తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్లు, జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, మార్కెట్ కమిటీలు తదితర పదవుల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని జానయ్య యాదవ్ అన్నారు. ప్రజల ముందుకు స్పష్టమైన రాజకీయ లెక్కలు, అజెండా, డిమాండ్లను తీసుకెళ్లి బీసీ సమాజం తన రాజకీయ ప్రాధాన్య తను స్పష్టంగా ప్రకటించుకోవాలని సూచించారు.

**ఓటు చైతన్యమే బీసీల రాజకీయ బలం**
ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను మాత్రమే నమ్ముకుండా, బీసీల రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ అవసరాలపై స్పష్టమైన అజెండాను రూపొందించుకోవాలని ఆయన అన్నారు. బీసీ సమాజం తన ఓటు విలువను గుర్తించి రాజకీయంగా ఆలోచించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు తమకు ఏమి ఇస్తాయనే దానికంటే, బీసీ సమాజం తన హక్కులు, ప్రాతినిధ్యం, అధికార భాగస్వామ్యంపై స్పష్టమైన డిమాండ్లతో ముందుకు వెళ్లాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**2028 లక్ష్యంగా రాజకీయ చైతన్యం**
బీసీల రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 2028 ఎన్నికలను ఒక ముఖ్యమైన రాజకీయ అవకాశంగా చూడాలని జానయ్య యాదవ్ అన్నారు. అయితే ఈ ప్రయాణం ఒక్క ఎన్నికతో ముగిసేది కాదని, భవిష్యత్ తరాలకు రాజకీయ అధికార భాగస్వామ్యాన్ని అందించే దీర్ఘకాలిక ఉద్యమంగా కొనసాగాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను బీసీల రాజకీయ పునాదిగా ఆయన అభివర్ణించారు. కులాల వారీగా సంఘటితం కావడంతో పాటు, అనంతరం బీసీలుగా ఐక్యమై రాజకీయ చైతన్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

**"56 శాతం జనాభాకు తగిన రాజకీయ వాటా కావాలి"**
బీసీల జనాభా శాతానికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం, అవకాశాలు దక్కాలని జానయ్య యాదవ్ స్పష్టం చేశారు. బీసీ సమాజం ఇకపై కేవలం హామీలు, ప్రకటనలు వినే స్థితిలో కాకుండా తన రాజకీయ అజెండాను తానే రూపొందించుకునే స్థాయికి ఎదగాలని అన్నారు."జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలు రాజకీయంగా కూడా తమ హక్కైన భాగస్వామ్యాన్ని సాధించుకోవాలి. అందుకోసం కులాల వారీగా చైతన్యం, బీసీలుగా ఐక్యత, రాజకీయంగా సంఘటిత పోరాటం అవసరం"లి అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో లో రాష్ట్ర బీసీ నాయకులు నీరజ గౌడ్ , వాసు కె యాదవ్ గారు, బొంగు ప్రసాద్ గౌడ్ గారు,మేకల కృష్ణ యాదవ్ , నాగరాజు యాదవ్ తదితర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

# లాల్ జి పాడ ముత్యాలమ్మ ఆలయాన్ని భక్తుల కోసం తెరవాలి

- **ముప్పిడి మారయ్య**

**నల్లగొండ- సెప్టెంబర్ 12 ( సత్య నిష్ట)**
నల్గొండ జిల్లా లాల్ జి పాడ గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయాన్ని భక్తులందరికీ అందుబాటులో ఉంచాలని గ్రామస్థుడు ముప్పిడి మారయ్య కోరారు. ఈ మేరకు శనివారం గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ ప్రజలను ఉద్దేశించి విజ్ఞప్తి పత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముత్యాలమ్మ ఆలయం ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తి కాదని, సభ్యత్వం పొందిన వారందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది మాత్రమే ఆలయం తమదేనని చెప్పుకోవడం, ఆలయానికి



తాళం వేయడం సరైన చర్య కాదన్నారు. దేవాలయం అందరిదీ, దేవుడు అందరివాడని, భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరారు. గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనేలా సహకరించాలని, గణపతి ఉత్సవాల నేపథ్యంలో భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించుకునేందుకు ఆలయ తాళాలు తీసి సహకరించాలని మానవ నాయక్‌తో పాటు సంబంధిత సభ్యులను విజ్ఞప్తి చేశారు.గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించి, ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ముప్పిడి మారయ్య కోరారు. ఈ విషయంలో గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో వ్యవహరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# సేవా కార్యక్రమాలకు వై.ఆర్ పి. ఫౌండేషన్ ఆదర్శం



● **చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు**

**నలగొండ --సెప్టెంబర్ 12( సత్య నిష్ఠ)**

సమాజసేవే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిషాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో పలు ప్రాంతాల్లో ఈరోజు కొన్ని వేల మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయ మని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ వ్యవస్థాప కులు బొమ్మపాల గిరిబాబు అన్నారు. వైఆర్పి ఫౌండేషన్ వ్యవస్థాప కులు ఎలిషాల రవి ప్రసాద్ అనేక సామాజిక, ఆధ్యాత్మిక, విద్యా సేవ, క్రీడా సేవ కార్యక్రమాలు చేపడుతూ సమాజా నికి ఆదర్శంగా నిలుస్తున్నారని గిరిబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు వెచ్చిస్తూ విద్యాదానం చేయడం, విద్యార్థులకు అండగా నిలవ డం అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.

# సికింద్రాబాద్ పీజీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● **గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు**

**హైదరాబాద్ - సెప్టెంబర్ 12(సత్య నిష్ఠ)**

సికింద్రాబాద్ పీజీ కళాశాల పబ్లిక్ అడ్మిని స్టేషన్ 2007-09 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం హైదరాబాద్లోని నాగోల్ లో గల ఓ ప్రైవేటు హోటల్లో గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించారు. గెట్ టుగెదర్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు గల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాలను జీవిత విశేషాలను ఒకరికి ఒకరు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమా నికి హాజరైన రిటైర్డ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ ఓ డి లు అమరేందర్ రెడ్డి ,లలిత్ కుమార్ లు మాట్లాడుతూ 17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకోవడం చాలా గొప్ప విషయం





అన్నారు. ఒకరికి ఒకరు కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం గొప్ప అనుభూతి ఇస్తుంది అన్నారు. జీవితంలో ప్రతిక్షణం విలువైనదని అన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ప్రొఫెసర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పయ్యావుల నాగరాజు,ఎండీ సయ్యద్,శంకర్ , శ్రీనివాస్ ,నాగేశ్వరరావు, మహేశ్వర్ , ఎల్ బి శాస్త్రి , రామకృష్ణ గౌడ్, అరుణ్ చందర్ ,జాన్ మొహమ్మద్, , సత్తయ్య, ప్రమోద్ కుమార్, జైపాల్, సత్యనారాయణ,రఘుపతి,శరత్ నాయక్,గోపాల్ నాయక్, సంజయ్, ఈశ్వర్ , సోని రాజ్ ,హరిని, సత్య వరలక్ష్మి, మాలతి తదితరులు పాల్గొన్నారు.